సంపుటము – I
సమావేశము– I
నెం. 1

వెల రూ.3-00
9 జూన్, 2014
సోమవారము,
(శక సం. 1936,
జ్యేష్ఠం – 19)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

విషయ సూచిక — పేజి నెం.

1. సభాసమక్షంలో సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము ... 1

2. ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము చేసిన సభ్యుల పట్టిక ... 3

# తెలంగాణ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| తాత్కాలిక ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్ |
| | | శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి ఎ. చంద్రభాగ |
| | | శ్రీమతి వి. ఎన్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (మొదటి సమావేశము : మొదటి రోజు)

---

**సోమవారము, జూన్ 9, 2014**

---

(సభ ఉదయం 11.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ యాక్టింగ్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు. జాతీయ గీతం ఆలాపనతో సభా కార్యక్రమం మొదలైంది.)

## సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము

మిస్టర్ ఛైర్మన్: తెలంగాణా రాష్ట్ర శాసన మండలి మొదటి సమావేశానికి విచ్చేసిన మీ అందరికీ స్వాగతం .

రాజ్యాంగ చట్టంలోని 188వ పరిచ్ఛేదం మరియు శాసన మండలి తాత్కాలిక నిబంధనావళిలోని 6వ నియమం క్రింద గౌరవ సభ్యులు ప్రమాణం లేక ప్రతిజ్ఞా స్వీకారం చేయవలెను. ప్రమాణ స్వీకారం అనంతరం తెలంగాణ శాసన మండలిలో తమ స్థానాలను స్వీకరించే ముందు సభ్యుల పట్టికలో ప్రతి సభ్యుడు సంతకం చేయవలెను.

శాసన మండలి కార్యదర్శి ముందుగా గౌరవ ఉప ముఖ్యమంత్రి, ఆ తర్వాత ప్రధాన ప్రతిపక్ష నాయకులచే ప్రమాణ స్వీకారం చేయించెదరు. అటు పిమ్మట, అక్షర క్రమంలో సభ్యుల్ని ప్రమాణ స్వీకారం కొరకు పిలవబడును.

సభ్యుడి పేరును పిలిచినపుడు, కార్యదర్శి టేబుల్ కుడి వైపుకు వెళ్లాలి. అక్కడ వారికి ప్రమాణం లేక ప్రతిజ్ఞా పత్రం ఇవ్వబడును. అధ్యక్ష ఆసనానికి ఎదురుగా నిలబడి ప్రమాణం లేక ప్రతిజ్ఞా స్వీకారం చేసి అధ్యక్షుల వారికి అభివాదం చేయాలి. ఆ తర్వాత అధ్యక్షుల ఆసనానికి వెనుకవైపు నుండి కదులుతూ, మరో వైపు టేబుల్ వద్దకు వచ్చి సభ్యుల పట్టికలో సంతకం చేయవలెను. పిమ్మట సభలో వారి స్థానం వద్దకు వెళ్లి కూర్చోవాలి.

ప్రస్తుతానికి సభలో సభ్యులకు నిర్థిష్ట స్థానాలు కేటాయించబడలేదు. కాబట్టి ఏస్థానంలోనైనా కూర్చోవచ్చు.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ః అధ్యక్షా, ధన్యవాదాలు . భారతదేశంలో ఈరోజు 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఎంబ్లమ్/లోగో అఫీషియల్‌గా బ్రహ్మాండంగా తయారు చేశారు. ఇందులో గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణా అని ఇంగ్లీష్‌లో, అలాగే ఉర్దూలో తెలంగాణా సర్కార్ అని, తెలుగులో ....

మిస్టర్ ఛైర్మన్ః సార్, దయచేసి ప్రమాణ స్వీకారం చేయండి ముందు.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ః సార్, ఇది నా పర్సనల్ విషయం కాదు. క్లారిఫికేషన్ అడుగుతున్నాను. ఎందుకంటే 23 జిల్లాలతో రాష్ట్రం ఉమ్మడిగా ఉన్నపుడు 15 జిల్లాలలో Urdu is second language. తెలంగాణాలోని పది జిల్లాలలో ఉర్దూ సెకండ్ ల్యాంగ్వేజీగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ఎంబ్లమ్‌లో తెలంగాణా సర్కార్ అన్నపుడు, అసెంబ్లీ నుంచి వచ్చిన ఎంబ్లమ్‌లో మాత్రం ఉర్దూను గాయబ్ చేశారు. ఈ విషయంలో ఎవరు పొరపాటు చేశారు? ఉర్దూను ఎందుకు తీసేశారు? ఉర్దూపై ఎందుకు చిన్నచూపు చూశారు?

మిస్టర్ ఛైర్మన్ః దాన్ని చీఫ్ మినిస్టర్ గారితో మాట్లాడి మార్పిద్దాం . ఇప్పుడే కదా మనం సమావేశాలు ప్రారంభించింది !

جناب محمد علی شبیر (Sri Md.Ali Shabbir): یہاں اس ایمبلم میں اردو زبان کیوں نکال دی گئی ہے، اس کا جواب دینے تک میں حلف نہیں لوں گا، میں چاہتا ہوں کہ آپ اس کا جواب دیں، اس کے بعد اگر میں clarification سے متفق ہوں گا تو oath لوں گا، ورنہ میں یہ حلف نہ لے کر واپس چلا جاؤں گا۔ مجھے اس کا جواب چاہئے، گورنمنٹ آف تلنگانہ کا emblem ایک ہے، اسمبلی کا ایک ہے۔ اسمبلی کے ایمبلم میں اردو کو نکال دیا گیا ہے، گورنمنٹ ایمبلم میں اردو موجود ہے۔

గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణా ఎంబ్లమ్మే మనకుంటుందా? లేక మనకు సెపరేటుగా ఉంటుందా?

మిస్టర్ ఛైర్మన్ః అసెంబ్లీలో ఏదైతే ఉందో అది మార్పు చేయమని చెబుదాం.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్: నేను ఈరోజు ఓత్ తీసుకోను సార్. నేను అడిగిన దానికి క్లారిఫికేషన్ ఇచ్చిన తర్వాతే ఓత్ తీసుకుంటాను.

మిస్టర్ ఛైర్మన్: ఇంత చిన్న విషయం గురించి అలా అంటే ఎలా? ఈరోజే మాట్లాడి మార్పిస్తాను.

جناب محمد علی شبیر (Sri Md.Ali Shabbir): صاحب! میں نے پہلے بھی کہا تھا کہ جب تک مجھے اس بارے میں clarification نہیں ملے گا، میں oath نہیں لوں گا۔ میں آپ سے گزارش کرتا ہوں کہ آپ گورنمنٹ سے clarification منگوائیں۔

## ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము చేసిన సభ్యుల పట్టిక

1. Sri Mohammed Mahmood Ali
2. Sri D. Srinivas
3. Sri K.R.Amos
4. Sri T. Bhanu Prasad Rao
5. Sri V.Bhoopal Reddy
6. Sri Kapilavai Dileep Kumar
7. Sri Farooq Hussain
8. Sri Gangadhar Goud Vullolla
9. Sri S. Jagadeeswar Reddy
10. Sri Katepally Janardhan Reddy
11. Dr.K.Nageshwar
12. Sri Potla Nageswar Rao
13. Sri Arikala Narsa Reddy
14. Sri Patnam Narender Reddy
15. Sri Nagapuri Rajalingam
16. Sri D.Rajeswar Rao
17. Sri M. Ranga Reddy
18. Sri Poola Ravinder
19. Sri T.Santosh Kumar
20. Sri Peer Shabbir Ahmed
21. Sri Mohammed Saleem

22. Sri Ponguleti Sudhakar Reddy
23. Sri Paturi Sudhakar Reddy
24. Sri Syed Altaf Hyder Razvi
25. Sri K. Swamy Goud
26. Sri B. Venkat Rao
27. Sri Bodakunti Venkateswarlu
28. Sri Kompally Yadava Reddy

جناب محمد محمود علی (Sri Mohd.Mahmood Ali): ہمارے سینیر لیڈر جناب محمد علی شبیر صاحب کے اٹھائے گئے مسئلہ پر میں یہ کہنا چاہتا ہوں کہ اس مسئلہ کی یکسوئی کی جائے گی۔ میں گزارش کرتا ہوں کہ آپ حلف لے لیں۔

30. Sri Mohammad Ali Shabbir

మిస్టర్ ఛైర్మన్: గౌరవ సభ్యులకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గారు జూన్ 11, 2014వ తేదీ ఉదయం 11గంటలకు శాసన పరిషత్తు మరియు శాసనసభ సభ్యులను (ఉభయసభలను) ఉద్దేశించి తెలంగాణ రాష్ట్రశాసనసభ హాల్‌లో ప్రసంగించెదరు. కావున సభ్యులందరూ ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా, హిమాచల్ ప్రదేశ్‌లో అనుకోని సంఘటన జరిగింది. మన రాష్ట్రానికి చెందిన 24 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు అక్కడ వరదల్లో కొట్టుకుపోవడం జరిగింది. బియాస్ నదీ తీరంలో విద్యార్థులు ఫోటోలు దిగుతున్న సందర్భంలో ఆ నదికి పైన ఉన్న 'లార్జీ' జల విద్యుత్ కేంద్రానికి సంబంధించిన జలాశయం నుంచి నీటిని విడుదల చేయడంతో అకస్మాత్తుగా నీటి ఉధృతి పెరిగి ఈ సంఘటన జరిగింది. మన రాష్ట్ర ప్రభుత్వం హోం మినిష్టర్‌గారిని సంఘటన జరిగిన ప్రాంతానికి పంపడం జరిగింది. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ గారితో రాత్రి స్వయంగా నేను ఈ విషయం గురించి మాట్లాడాను. వాళ్లు చెప్పిన దాని ప్రకారం – అక్కడ సైన్ బోర్డ్స్ ఉన్నా, అది ప్రొహిబిటెడ్ ఏరియా అని సూచిస్తున్నా అక్కడికి వెళ్లారని చెబుతున్నారు. వియన్‌ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో మా ఖమ్మం జిల్లాకి చెందిన గోళ్లపాడు కిరణ్ అనే విద్యార్థి కూడా ఉన్నాడు. వాళ్లకు ఎటువంటి అపాయం

కలగకుండా ఉండాలని, వాళ్లంతా క్షేమంగా తిరిగి రావాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా అవసరమైన అన్ని సహాయక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. జరిగిన సంఘటన పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, వాళ్లకు ఎటువంటి ప్రమాదం/అపాయం జరగకుండా ఉండాలని వాళ్ల కుటుంబ సభ్యుల తరఫున కోరుకుంటూ, వాళ్లంతా క్షేమంగా తిరిగి రావాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. జరిగిన సంఘటనపై ఈ రెండు మాటలు మాట్లాడడానికి అనుమతి ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

جناب محمد سلیم (Sri Mohd.Saleem): صاحب! ہماچل پردیش کے حالیہ واقعہ میں حیدرآباد میں جو طلبا غرق ہو گئے ہیں، اس سلسلہ میں سخت کاروائی کی جانی چاہئے۔ ڈپٹی سی ایم صاحب سے ہماری اپیل ہے کہ وہ ادھر توجہ دیں تو مہربانی ہوگی۔ وہاں پر جو واقعہ ہوا، اس کے لئے جتنا ہو سکے، حکومت سے جو کچھ بھیجا گیا، مرکزی حکومت سے اس سلسلہ میں جلد اقدامات کئے جانے ضروری ہیں۔

మిస్టర్ ఛైర్మన్: అఫీషియల్‌గా డిక్లేర్ చేయలేదు. రేపు సియం గారితో మాట్లాడి మనం ఇక్కడ సంతాపం వ్యక్తం చేద్దాం .

11.50 ఉ. శ్రీ డి. శ్రీనివాస్ (అసెంబ్లీ) : అధ్యక్షా, హిమాచల్ ప్రదేశ్‌లో నిన్న జరిగినటువంటి సంఘటనలో మన రాష్ట్రం నుండి విహార యాత్రకు వెళ్లి చనిపోయిన పిల్లలకు, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢమైన సానుభూతి తెలియజేస్తున్నాను. అంతే కాకుండా మిగిలినటువంటి పిల్లలకు కూడా ఏ రకమైన సహాయసహకారాలు అందించాలన్న విషయంపై రేపటిలోగా ప్రభుత్వం తరఫున ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే తెలంగాణ రాష్ట్రానికి చెందిన పూర్ణ మరియు ఆనంద్ అనే పిల్లలు చిన్న వయస్సులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడం మన రాష్ట్రానికి గర్వకారణం. వారిని ప్రభుత్వం గుర్తించి వారికి సరైన ప్రోత్సాహకాలు ఇవ్వడమే కాకుండా వారిని సన్మానించి భవిష్యత్తులో కూడా వారిని ప్రోత్సాహించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) ః హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన సంఘటనపై తెలంగాణ రాష్ట్ర శాసన మండలి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లుగా తీర్మానాన్ని ఆమోదించండి. దానికి అభ్యంతరం ఏమీ లేదు. నా స్నేహితుడి కొడుకు కూడా అందులో కొట్టుకుపోవడం జరిగింది.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (అసెంబ్లీ) ః అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన. అంతకు క్రితం ఉత్తరాఖండ్‌లో కూడా చాలా మంది చనిపోవడం జరిగింది. నిన్నటిదైతే చాలా దారుణం. అక్కడి వారు ఆకస్మికంగా, ఎవ్వరికీ చెప్పకుండా నీరు వదలడం వల్ల ఇంత పెద్ద దుస్సంఘటన జరిగింది. చనిపోయిన వారిలో ఇద్దరు పిల్లలు వరంగల్ జిల్లా నుండి ఉన్నట్టుగా తెలిసింది. అందులో భాగంగానే తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి ఒక్కొక్క ప్రత్యేక విమానం వారి సహాయ చర్యల నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే శ్రీ రాజ్‌నాథ్ సింగ్ గారితో మాట్లాడితే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖా వారితో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకుంటానని వారు తెలియజేయడం జరిగింది. దాని మీద విచారం వ్యక్తం చేస్తూ తీర్మానం చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించినటువంటి మన రాష్ట్రపిల్లలైన పూర్ణ, ఆనంద్‌లను సత్కరించాల్సిందిగా సభ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (అసెంబ్లీ) ః మొట్ట మొదటగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంగా మొదటి శాసన మండలి అధ్యక్షుడిగా ఎన్నికైన మీకు మరియు ప్రమాణ స్వీకారం చేసినటువంటి తోటి సభ్యులందరికీ కూడా అభినందనలు తెలియజేసుకుంటూ, మొదటి తెలంగాణ శాసన మండలిలో మనందరం పాల్గొంటున్నందుకు అదృష్టంగా భావిస్తూ, హిమాచల్ ప్రదేశ్‌లో జరిగినటువంటి సంఘటనలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పిల్లలు కొందరు చనిపోయినట్టు, మరి కొందరు నదిలో కొట్టుకుపోయినట్టు వస్తున్న వార్తల సందర్భంగా వారందరినీ సురక్షితంగా తీసుకురావాలని మీద్వారా గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. అలాగే సభ్యులు డా. కె. నాగేశ్వర్ గారు కోరినట్లు చనిపోయినటువంటి పిల్లల కొరకు సంతాప తీర్మానం పెట్టాలని కోరుతున్నాను. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించినటువంటి పూర్ణా, ఆనంద్ అనే పిల్లలకు నేను

అభినందనలు తెలియజేస్తున్నాను. ఇటువంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నటువంటి విద్యార్థులకు ప్రభుత్వం తరపున సహాయసహకారాలు అందజేయాలని కోరుకుంటున్నాను. మొట్టమొదటగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ రాష్ట్రసమితి పార్టీకి అభినందనలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

శ్రీ అరికెల నర్సారెడ్డి (స్థానిక సంస్థలు) : మొట్టమొదటి తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్‌గా ఎన్నికైన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మొట్టమొదటి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినటువంటి శ్రీ కె. చంద్రశేఖర్ గారికి, ప్రతిపక్షనాయకులైన శ్రీ డి. శ్రీనివాస్ గారికి మరియు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వేరుపడి తెలంగాణ రాష్ట్ర శాసన మండలిలో కూర్చోవడానికి కారకులై ఆత్మహత్యలు చేసుకున్న వారి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించాలని కోరుతున్నాను. 60 సంవత్సరాలుగా ఏఏ పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామో అందులో ఏదైతే మనం కోల్పోయామో దానిని గుర్తించాలి. అలాగే ఈ రాష్ట్రం కోసం ఎవరైతే ఆత్మ త్యాగం చేశారో వారికి, వారి కుటుంబాలకు ఈ రాష్ట్రం అంకితం చేయాలని తెలియజేసుకుంటూ, మరొక్కసారి మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ కె. స్వామిగౌడ్ (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, మొదటి తెలంగాణ రాష్ట్ర శాసన మండలికి ఛైర్మన్‌గా ఎన్నికైన మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా ప్రమాణ స్వీకారం చేసినటువంటి అన్ని పార్టీల మిత్రులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. విహార యాత్రకు తీసుకువెళ్లినటువంటి యాజమాన్యం పిల్లలపట్ల సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం కొంత ఇబ్బంది కలుగజేసింది. ఆ ఇబ్బందికి ఈరోజు ఆ కుటుంబాలు తల్లడిల్లుతున్నాయి. దానిపట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గారైన శ్రీ కె. చంద్రశేఖర్ గారు పిల్లలు గల్లంతైన ప్రాంతానికి హోంమంత్రి గారిని పంపడానికి తగిన చర్యలు తీసుకొని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం కూడా జరిగింది. శాసన మండలి నుండి

శ్రీ మహ్మద్ మహమూద్ అలీ గారిని ఉప ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నందుకు నేను సభ పక్షాన మరియు నా వ్యక్తిగతంగా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈనాడు ఈ శాసన మండలి ఏర్పాటు జరగడానికి 1969 నుండి ఇప్పటి వరకు ఎంతో మంది అమరులైనటువంటి తెలంగాణ ప్రజలే ముఖ్య కారణమని తెలియజేస్తూ, వీరైతే వారి ఆత్మ శాంతికి ఒక్క నిమిషం మౌనం పాటించాలని సభాముఖంగా కోరుకుంటున్నాను. నిన్నటి వరకు తెలంగాణాకు ఆంధ్రులు చేసినటువంటి ఆన్యాయం గురించి మాట్లాడుకున్నాం. కానీ, ఈరోజు తెలంగాణాను అభివృద్ధి చేసుకొనే అవకాశం మనకు ఉంది. కాబట్టి, మండలిలో ఉన్నటువంటి అన్ని పక్షాలను విజ్ఞప్తి చేసేదేమంటే, తెలంగాణ ప్రభుత్వం చేసే అన్ని సంక్షేమ పథకాలకు నిర్మాణాత్మకమైన పాత్రను పోషించేందుకు అవసరమైన సూచనలు చేస్తూ, తెలంగాణ అభివృద్ధి కోసం పాటు పడాల్సిందిగా తెలంగాణ పార్టీ తరఫున మరియు వ్యక్తిగతంగా నా మిత్రులందరినీ కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) ః అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రఏర్పాటు దినాన్ని ఒక "హిస్టారిక్ డే"గా చూడాలని కోరుతున్నాను.

جناب سید الطاف حیدر رضوی (Sri Syed Altaf Hyder Razvi): صاحب! میں سب کو مبارکباد دینا چاہتا ہوں کہ تلنگانہ کونسل کا یہ پہلا اجلاس ہے اور پچھلے ساٹھ سال سے جو جدوجہد ہو رہی تھی، الحمدللہ آج ایک اچھی حکومت بنی ہے، اور اس میں نمائندگی بھی اچھی ہوئی اور اچھے طور پر ہمارے جناب محمد محمود علی صاحب کو ڈپٹی چیف منسٹر بنایا گیا ہے، میں ان کو مبارکباد دینا چاہتا ہوں اور یہ امید کرتا ہوں کہ آنے والے دنوں میں تلنگانہ جس طریقہ سے پہلے دور میں secular state ہوا کرتا تھا، ترقی کی راہ میں تلنگانہ تیزی سے آگے بڑھے گا اور ان تمام ترقیاتی کاموں میں میں اپنی جماعت کی جانب سے پورا co-operation اور پوری تائید جو ہم سے صدر محترم بیرسٹر اسدالدین اویسی صاحب نے دیا ہے، یہاں پر کونسل کے بھی جو اجلاس ہوں گے مختلف چیزوں کے مباحث ہوں گے، میں یہ اپیل کرتا ہوں کہ ایک اچھے ماحول میں، ایک اچھے انداز سے یہاں پر کام ہو اور کل کا یہ جو واقعہ ہوا ہے، میں اس میں اپنی جماعت کی طرف سے ان تمام لوگوں کو جن کے بچے وہاں پر گئے ہوئے تھے، ان کے گھروں میں غم کا ماحول اور ماتم کا منظر ہے، میں ان تمام افراد خاندان کو اپنی طرف سے، اپنی جماعت کی طرف سے یہ کہنا چاہتا ہوں کہ تلنگانہ حکومت ان کی امداد کی ہر ممکن کوشش کر رہی ہے، ان کے لئے اسی طریقہ سے وہاں کی حکومت سے بات کر کے rescue operation بھیجیں۔ ہمارے ہوم منسٹر صاحب بھی وہاں جا رہے ہیں، امید ہے کہ وہاں سے یہ طلبا جو آج اپنے خاندان کے لئے مستقبل بنتے ہیں، ان لوگوں کو وہاں سے لایا جائے، جو بھی حتی الامکان مدد دی جا سکتی ہے، دی جائے، اور ساتھ میں میں ان تمام لوگوں کو بھی تعزیت پیش کرتا ہوں جو گلشن باغ کے فسادات میں متاثر ہوئے، اور بالخصوص جن کی جانیں گئیں، میں یہاں جناب محمود علی، ڈپٹی چیف منسٹر صاحب سے کہنا چاہتا ہوں کہ اس میں ایک udicial inquiry کی جائے تا کہ پتہ چلے کہ وہ تین معصوم لوگ کیسے اپنی جان گنوا بیٹھے، ان کے اور ان کے ورثہ سے بھی میں توقع کرتا ہوں کہ آنے والے دنوں میں ایک Judicial Supreme Judge بٹھایا جائے اور آنے والے دنوں کے لئے اس ہاؤز کو اور بالخصوص آپ کو ایک اچھا ہاؤز چلانے کے لئے اچھا debate چلانے کے لئے نیک تمنائیں اپنی جماعت کی طرف سے پیش کرتا ہوں۔

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఈరోజు మొట్టమొదటి సభ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై, ప్రమాణ స్వీకారం చేసిన తరవాత ఇన్ని అంశాలను లేవనెత్తడం జరిగింది. హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన సంఘటనపై విచారణ వ్యక్తం చేస్తూ దానిపైన తీర్మానం చేయడానికి అందరి సభ్యులకు సమ్మతమే. అదేరకంగా తెలంగాణ రాష్ట్రసాధనలో అమరులైన వారి విషయంలో కూడా తీర్మానం చేయడానికి మేము సమ్మతమే. గౌరవ సభ్యులు శ్రీ కె. స్వామిగౌడ్ మాట్లాడుతూ, తెలంగాణలో ఉన్నటువంటి ప్రభుత్వం చేసేటువంటి కార్యక్రమాలకు ప్రతిపక్షం వారు నిర్మాణాత్మకమైన సహాయసహకారాలు అందించాలని అన్నారు. అందుకు నేను చెప్పేదేమంటే, నిర్మాణాత్మకమైన సహకారాన్ని మేము ఖచ్చితంగా అందిస్తాం. మేము కోరేది ఏమంటే, ఏ కారణాలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కోరుకున్నామో వాటిని సాధించే బాధ్యత ఖచ్చితంగా ప్రభుత్వంపై ఉంది. కాని నాలుగు రోజుల్లో ఏదైతే రైతుల ఆత్మహత్యల వరకు పోయిందో దానిపై స్వయాన గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, "ఎవరో ఒకరు మాట్లాడితే దానిని సీరియస్‌గా తీసుకోడానికి వీలు లేదు, చనిపోయిన వారు ఎందుకు చనిపోయారో ఎవరికి తెలుసు" అని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతిపక్షంగా మేము గళం ఎత్తాల్సిన అవసరం వస్తుంది. ప్రభుత్వం వాగ్దానం చేసినట్లుగా రైతుల ఋణ మాఫీ అంశాన్ని తప్పకుండా శిరసావహించాలి. మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మాయొక్క సహకారం ఉంటుంది. కానీ, ఎక్కడ మాట తప్పినా ప్రతిపక్షం తప్పక ఎండగడుతుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా చేపట్టిన సంక్షేమ పథకాలను తప్పకుండా అమలులో ఉంచాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అటువంటి వాటిలో నిర్మాణాత్మకమైన సహకారాన్ని శంకించాల్సిన పని లేదు. మీరు మాత్రం దయచేసి తప్పులు చేయకండి. మీరు ఇచ్చిన మాటను నెరవేర్చండి.

**12.05 మ.** మిస్టర్ ఛైర్మన్ : హిమాచల్ ప్రదేశ్ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రభుత్వం ముందర ఉన్నాయి. ప్రభుత్వం నుంచి కూడా స్పందన వస్తున్నది. కౌన్సిల్‌లో కూడా దీనికి సంబంధించి చర్చిద్దాము. అదేవిధంగా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాన్ని కూడా పరిశీలించి, తదుపరి సమావేశంలో పై విషయాలన్నీ కూడా చర్చిద్దాము.

శ్రీ అరికెల నర్సారెడ్డి ః అధ్యక్షా, ఈ రోజు మొదటి సమావేశం కాబట్టి, అమరవీరులకు సంబంధించి మౌనం పాటిద్దాము. వారు చేసిన త్యాగాల ఫలితంగా ఈ రోజు మనకు రాష్ట్రం వచ్చింది.

మిస్టర్ ఛైర్మన్ ః డెప్యూటీ సి.ఎం. గారి అభిప్రాయం కూడా తీసుకుందాము.

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, దీనిపైన డిబేట్, డిస్కషన్ అనవసరం. Mood of the House has to be considered. The House wants to pass a Resolution, condoling the tragedy. ఇది కేవలం ప్రభుత్వం ఒక్కదానికే సంబంధించిన అంశం కాదు. యావత్ తెలంగాణా ప్రజలకు సంబంధించిన అంశం కనుక, అధికారికంగానే డెప్యూటీ ఛీఫ్ మినిష్టర్‌గారిని మూవ్ చేయమనండి. పై అంశాలకు సంబంధించి అన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా సిద్ధంగానే ఉన్నాయి కనుక తెలంగాణా లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రత్యేకంగా ఆత్మ బలిదానం చేసిన యువకులందరికీ సానుభూతిని, సంతాపాన్ని తెలుపుతూ, మనము దీనిపైన రిజల్యూషన్ పాస్ చేయడం వలన ప్రజలలో ఒక మంచి సంకేతాన్ని పంపుతాము. హిమాచల్ ప్రదేశ్ సంఘటనకు సంబంధించిన అంశం, ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన వ్యక్తులకు సంబంధించిన అంశము మొదలైన వాటిలో రిజల్యూషన్‌కు సంబంధించి ఏవిధమైన తప్పు లేదు. దీనిపైన ప్రభుత్వం పెద్దఎత్తున ముందుకు వచ్చినా, దానికి కూడా మేము సహకరిస్తాము.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, మీరు నాకు అవకాశం ఇస్తే, ఆ రెండు తీర్మానాలను నేను మూవ్ చేస్తాను. సభను ఆమోదించనివ్వండి. కౌన్సిల్ అడ్‌హాక్ రూల్స్‌లో ప్రమాణం చేసిన రోజు వేరే పని చేయకూడదని ఏమీ లేదు. ప్రమాణం చేసిన రోజున ఎక్కువ పని చేయాలి.

جناب محمد محمود علی (Sri Mohd.Mahmood Ali): جو تلنگانہ کے لئے شہید ہوئے، یقیناً انہیں خراج عقیدت پیش کیا جانا چاہئے۔ یقیناً ٹی آر ایس پارٹی نے ان کے لئے ہاؤزنگ اسکیم اور دس لاکھ روپئے ex-gratia اور ان کے خاندان میں سے ایک فرد کو سرکاری ملازمت دینے کا وعدہ کیا ہے۔ ان کے لئے دو منٹ کی خاموشی منائیں گے اور ان کے لئے جو بھی ہوگا فراہم کریں گے۔

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, సభ మౌనం పాటించే ముందు ఒక విషయం మనవి చేస్తాను. డెప్యూటీ సిఎం గారు అంశాన్ని ప్రస్తావించారు. అమరవీరుల కుటుంబాలకు ప్రకటించిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తామని చెప్పిన అంశాలకు కట్టుబడి ఉండాలి. మేము వారు చేసిన తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తూ, తప్పకుండా అవన్నీ అమలు చేస్తారని నమ్ముతున్నాము.

MR. CHAIRAMAN: Now we shall observe silence for two minutes.

(Then the House observed **TWO** Minutes silence)

Now, the House is adjourned to meet again on 11th June, 2014 at 11.00 a.m.

(The House, then adjourned at 12.10 p.m. to meet again at 11.00 a.m. on Wednesday, the 11th day of June, 2014).

☺☺☺